batukammanews.com
TEL/2019/78873

బతుకమ్మ


7 నవంబర్ 2026
శనివారం

తాజా వార్తల సద్దిమూట

కామారెడ్డి మున్సిపాలిటీపై

కలెక్టర్ ఫోకస్

అక్రమాలపై విచారణ అధికారిగా
అఫీషనల్ కలెక్టర్ నియమాకం



- స్క్రాప్ మాయమైన ఘటనలపై కలెక్టర్ సీరియస్ 2 లో
- కేసు నమోదు చేయాలనీ ఆదేశాలు



జిల్లా కలెక్టర్‌కు అవినీతి, అక్రమాలపై ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ కౌన్సిలర్లు

కామారెడ్డి మున్సిపాలిటీలో అవకతవకలు,టేక్రియాల్ చెరువులోంచి స్క్రాప్ మాయమైన ఘటనలపై కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సీరియస్ అయ్యారు. సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్‌వై గిరిని ఆదేశించారు. బల్దియాలో పాత సామగ్రి దొంగతనాలు, బల్దియాలో జరుగుతున్న వ్యవహారంపై కలెక్టర్ ఫోకస్ పెంచారు. ఈ ఘటనపై స్పందించిన కామారెడ్డి జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. టేక్రియాల్ చెరువులో నిమజ్జనం చేసిన 800 గణపతి, 300ల దుర్గామాత విగ్రహాల తాలూక స్టాండ్స్, ఇనుమ సామగ్రి మాయం అయినా సంఘటన పై జిల్లా కలెక్టర్ సీరియస్ అయ్యారు. సీసీ కెమెరాల ఏర్పాటు పనుల్లో ఓ ప్రజాప్రతినిధి భర్త జోక్యంపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టారు. విచారణ అధికారిగా నియామకం అయినా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్‌వై గిరి కామారెడ్డి మున్సిపాలిటీ వ్యవహారంపై లోతుగా విచారణ చేపట్టారు. మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంజినీరింగ్ విభాగం చేపట్టిన టెండర్ల ప్రక్రియ, టేక్రియాల్ చెరువులో నిమజ్జనం చేసిన విగ్రహాల తాలూకు ఇనుమ సామగ్రిపై ఆరా తీశారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో ఉన్న పాత ఇనుప సామాను, కాలిపోయిన మోటార్లు, కాలిపోయిన స్టార్టర్లు, ఇనుప సామాను రూ.15లక్షల విలువైన ఇనుము మాయం జరిగిందా... ఎవరు చేశారు.. ఇందులో ఎవరి హస్తం ఉంది అనే కోణంలో విచారణ కొనసాగుతుంది. ఈ ఘటనలో ఓ సీనియర్ కౌన్సిలర్ ముఖ్య పాత్ర పోషించగా ముఖ్య ప్రజాప్రతినిధి భర్త కనుసన్నల్లో జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నా యి. గణపతి,దుర్గా మాత విగ్రహాలతో పాటు ఇనుప సామాను అమ్మకంలో అధికారుల పాత్ర ఎంత ఉందనే కోణంలో అరా తీస్తున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది నియామకాలు, వారి హాజరు, వేతనాల చెల్లింపుల్లో జరిగిన గోల్‌మాల్‌పై ఆరా తీస్తున్నారు.

– కామారెడ్డి, బతుకమ్మ



గడ్డిమందుతో

రైతుల ఆందోళన

2 లో
రైతులకు న్యాయం చేస్తామని
అధికారుల హామీ

తమకు న్యాయం చేశాకే
కళాశాలను ఏర్పాటు
చేయాలని కబ్జా
రైతుల నిరసన



తమకు న్యాయం చేసిన తర్వా తనే ప్రభు త్వం ఏర్పాటు చేసే ఐటిఐ కాలే జిని ఏర్పాటు చేయాలని రైతులు ఆందోళనకు దిగారు. కామారెడ్డి జిల్లా జిక్కనూర్ మండలం గుర్జకుంట శివారులో కబ్జాలో ఉన్న రైతులు తమకు న్యాయం చేయాలని తర్వాతనే కాలేజ ఏర్పాటు చేయాలని కోరుతూ గడ్డిమందుతో హల్ చల్ చేశారు. శుక్రవారం గుర్జకుంట భూమిలో సాగు చేస్తున్న పుట్ట భూపాల్, పుట్ట చిన్న నరసింహులు, పుట్ట రాములు, పుట్ట దుర్గయ్య, పుట్ట నరసింహులు, పుట్ట లక్ష్మీనర సింలు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఈ కళా శాల ఏర్పాటులో భాగంగా ప్రభుత్వం కేటాయించిన భూమిలో రెవెన్యూ అధికారులు మార్కు చేయడానికి రాగా ఈ బాధిత రైతులు వారిని అడ్డుకున్నారు. తమకు ప్రభుత్వం ఈ భూమిని కేటాయించిందని ఈ భూమిలో కళాశాల ఏర్పాటు చేస్తే తమ బతుకులు ఎలా అని, పక్క నే ఉన్న వేరే ప్రభుత్వ భూమిలో ఈ కళాశాలను ఏర్పా టు చేయా లని అధికారులతో వారు వాదించారు. లక్ష లు ఖర్చు చేసి ఈ భూమిని బాగు చేసుకున్నామని ఆవే దన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేసిన తర్వాతనే ఈ కళాశా ల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయగా అధికారులు స్పందించి బాధ్యత రైతులకు అన్యాయం జరగదని న్యాయం చేస్తామని ఈ కళాశాల ఏర్పాట్లు అడ్డుకోవద్దని విన్నవించారు. ఈ సర్వే నంబర్లు మిగులు భూమి ఉందని సర్వే చేయించిన తర్వాత ఈ కళాశా లకు ఫోను మిగులు భూమిని బాధితులకు కేటాయిం చడం జరుగుతుందని లేనియెడల మరోచోట భూమిని కేటాయించి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

– బిక్కనూర్, బతుకమ్మ



అతను ఒక జిల్లాపరిషత్ హై స్కూల్ స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్) బోధించే ఉపాధ్యాయుడు.. పేరుకులెక్కల మాస్టర్ అయినప్పటికి అతనికి పైసల లెక్కలు బాగా తెలుసు. అందుకే పేరుకు వృత్తిరిత్యా గవర్నమెంట్టీచర్ అయిన తెలిసిన వారందరి తో కలిసి జీరో చిట్టీల దందాకు తెరలేపారు. నవిపేట్ మండలఎమ్మార్సీ పరిధిలోని ఒక ఉపాధ్యాయుడు చేసిన ధర్జగా చిట్టీలపేరుతో దాదాపు రెండు కోట్ల రూపాయల మేరకు ప్రజలను మోసం చేసినట్లు వెలుగులోకివచ్చింది. అయితే అతను కొంతకాలంగా చట్ట విరుద్ధంగా నమ్మకస్తులైన స్థానికులు, సహచరఉపాధ్యాయులు ఇతరుల నుంచి పెద్ద ఎత్తున చిట్టీల రూపంలో డబ్బులు వసూలు చేశారు.

– నిజామాబాద్, బతుకమ్మ

పోలీస్ స్టేషన్ అవరణలో

ఫిర్యాదిపై కత్తులతో దాడి



మున్సిపల్ ఉద్యోగి శరీరంపై నాలుగు కత్తిపోట్లు
భూమి కొనుగోలు వివాదంలో దాడి

తనకు జరిగిన అన్యాయం, దౌర్జన్యంపై పోలిస్ స్టేషన్ లో పిర్యాదు చేసేందుకు వెళ్లిన వ్యక్తి పై కత్తులతో దాడి జరగింది. ఈ సంఘటన శుక్రవారం అలస్యంగా వెలుగు చూసింది. నగర శివారులోని మాణిక్ బండర్ గ్రామానికి చెందిన వినయ్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉద్యోగి గా పనిచేస్తున్నాడు. శుక్రవారం ఉదయం వినయ్ కుమార్ పై అదే గ్రామానికి చెందిన చెందిన ముగ్గురు వ్యక్తులు కత్తితో దాడి చేశారు. ఈ ఘటన దాస్ నగర్ లో మాక్లూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో జరుగడం కలకలం రేపింది.

– నిజామాబాద్ క్రైం, బతుకమ్మ

కామారెడ్డి మున్సిపాలిటీ పై
కలెక్టర్ ఫోకస్

పయివేట్ వ్యక్తికి సీసీ కెమెరా యాక్సెస్ పై కలెక్టర్ గరం... గరం

సీసీ కెమెరాల ఏర్పాటు పనుల్లో ఓ ముఖ్య ప్రజాప్రతినిది కుటుంబ సభ్యుల జోక్యంపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టారు. మున్సిపల్ సీసీ కెమెరా విషయంలో అధికారులకు ముఖ్యంగా కమిషనర్ కు మాత్రమే యాక్సెస్ ఉండాల్సి ఉన్నప్పటికీ ప్రజాప్రతినిధి భర్తకు సీసీ కెమెరా యాక్సెస్ ఇవ్వడంలో అంతర్యం ఏమిటని వాదనలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ కార్యాలయంలో కార్యకలాపాలను, ఉద్యోగుల విధులను సదరు ప్రజాప్రతినిధి భర్త తన ఫోన్ లో ఎప్పటికప్పుడు చెక్ చేస్తూ మానిటరింగ్ చేశారని ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ కు ఆధారాలతో సహా లిఖిత పూర్వకముగా ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ల ఫిర్యాదుతో కలెక్టర్ ఈ వ్యవహారంపై సీరియస్ అయి విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. మునిసిపల్ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్,రెవెన్యు,ఇంజనీరింగ్ విభాగాల్లో జరుగుతున్న పనులను సీసీ కెమెరాలో చూస్తూ ఆదేశాలు ఇస్తున్నారనే ప్రచారం జరుగుతుంది. ప్రయివేట్ వ్యక్తులకు సీసీ కెమెరా యాక్సెస్ ఘటన విషయంలో చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ గిరికి ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారు. కమిషనర్ చాంబర్ లో ఉన్న సీసీ కెమెరా తొలగించిన ఓ కౌన్సిలర్ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని సదరు ప్రజాప్రతినిధి భర్త పై బీఆర్ఎస్ కౌన్సిలర్లు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అలాగే టౌన్ ప్లానింగ్ విభాగం జారీ చేసిన నోటీసులు, తీసుకున్న చర్యలు, కౌన్సిల్ నెలవారీ సమావేశాల నిర్వహణ, గణేశ్ విగ్రహాల నిమజ్జనం కోసం కొనుగోలు చేసిన ఇనుప సామగ్రి వినియోగం, అనంతరం వాటి విక్రయాలపై విచారణ ప్రారంబం అయ్యింది. మున్సిపల్ వాహనాల నెలవారీ ఇంధన వినియోగం, వ్యాపార ట్రెడ్ లైసెన్స్‌లు, ఇంటి పన్ను మదింపు తదితర అంశాలపైనా లోతుగా విచారణ సాగుతుంది. కామారెడ్డి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య సిబ్బంది నియామకాలు,వారి హాజరు, వేతనాల చెల్లింపుల్లో జరిగిన గోల్‌మాల్‌పై కూడా అడిషనల్ కలెక్టర్ ఎన్ వై గిరి ఆరా తీస్తున్నారు.

మున్సిపల్ సమావేశం పెట్టక పోవడంపై ఫిర్యాదులు

ఆగస్టు 29 నటి నుంచి ఇప్పటి వరకు కామారెడ్డి మున్సిపల్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయకపోవడంపై బీ ఆర్ ఎస్, బీజేపీ, కాంగ్రెస్ కౌన్సిలర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై బీ ఆర్ ఎస్ కౌన్సిలరులు జిల్లా కలెక్టర్ కు, బీజేపీ, కాంగ్రెస్ కౌన్సిలర్లు అడిషనల్ కలెక్టర్ కు,మున్సిపల్ కమిషనర్ కు లిఖిత పూర్వకముగా ఫిర్యాదులు చేశారు. పండగల సమయంలో పట్టణ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పన విషయంలో చర్యలు తీసుకోవాలని బీ ఆర్ ఎస్, బీజేపీ, కాంగ్రెస్ కౌన్సిలర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషమైనా వెంటనే చర్యలు తీసుకోని ప్రతినెలా సమావేశం జరిగేలా చూడాలని, సత్వరమే మీటింగ్ ఏర్పాటు చేయాలనీ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు తీసుకోవాలని అదిషినల్ కలెక్టర్ కు ఆదేశాలు ఇచ్చారు.

ఘనంగా నల్లా మనోహర్‌రెడ్డి
జన్మదిన వేడుకలు



ఆరు మండలాల్లో కేక్ కటింగ్‌లు, పండ్ల పంపిణీలు .. ఆలయాల్లో ప్రత్యేక పూజలు

పెద్దపల్లి ప్రతినిధి, బతుకమ్మ :బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నల్లా మనోహర్‌రెడ్డి జన్మదిన వేడుకలు పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుచరులు ఆరు మండలాల్లో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పెద్దపూర్ మల్లన్న దేవాలయం, యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయం, జూలపల్లి శివాలయంలో నల్లా మనోహర్‌రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం పలు ప్రాంతాల్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడంతో పాటు ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద నిర్వహించిన వేడుకల్లో పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లా మనోహర్‌రెడ్డికి గజమాలతో ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నల్లా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. తన జన్మదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో వేడుకలు నిర్వహించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుచరులందరికీ హృద యపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై చూపిస్తున్న ప్రేమాభిమానాలు, ఆదరణ ఎంతో సంతోషాన్ని కలిగించాయని పేర్కొన్నారు. ప్రజాసేవలో మరింత బాధ్యతతో ముందుకు సాగేందుకు కార్యకర్తల అభి మానం కొత్త ఉత్సాహాన్ని ఇస్తోందన్నారు. రాబోయే రోజుల్లో పెద్దపల్లిలో బీజేపీ విజయమే లక్ష్యంగా పనిచేస్తానని, పెద్దపల్లిలో పార్టీ జెండా ఎగురవేయడానికి తన వంతు కృషి, సహకారం అందిస్తానని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులు, ప్రజల ఆశీస్సులు, సహకారం ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు రామగిరి అఖిల్, మహిళా మోర్చా నాయకురాళ్లు కునారపు రేణుక, బండారి లత, భాగ్యలక్ష్మి, వివిధ మండలాల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ అవరణలో
ఫిర్యాది పై కత్తులతో దాడి

బాధితుడు వినయ్ ను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి పోలీసులు తరలించారు. వినయ్ కు సంబంధించిన భూమిని తక్కువ రేటుకు ఇవ్వాలని పోరుగు వారు కోరుతున్నట్లు తెలిసింది. అయితే మార్కెట్ రేటు కాకుండా తక్కువ ధరకు ఇవ్వాలని ఓ యువకుడు శుక్రవారం ఉదయం వినయ్ తో ఇంటి వద్ద గొడవకు దిగినట్లు తెలిసింది. అక్కడ ఘర్షణ నేపథ్యంలో వినయ్ పోలిస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసేందుకు పిఎస్ కు వెళ్లారు. మాక్లూర్ పోలీస్ స్టేషన్ లో కారు దిగిన వినయ్ పై ముగ్గురు వ్యక్తులు కత్తితో పొడవడం తో అతనికి నాలుగు చోట్ల కత్తిపోట్లకు గురయ్యాడు. వినయ్ కేకలు విన్న పోలీసులు బయటకు వచ్చి వారి నుంచి అతడిని రక్షించి అసుపత్రికి తరలించారు. ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.వినయ్ పై కత్తులతో దాడి జరిగిన సంఘటన విషయం తెలిసిన గ్రామస్థులు, ధళితులు పోలిస్ స్టేషన్ కు వచ్చి దాడిచేసిన వ్యక్తులను అప్పగించాలని డిమాండ్ చేయడం ఉద్రిక్తతకు దారి తీసింది.ఈ విషయంలో వాస్తవాలను తెలుసుకునేందుకు నార్త్ రూరల్ సర్కిల్ సిఐ శ్రీనివాస్ స్పందించి స్లాట్ వివాదంలో గోడవలు జరిగి కత్తిపోట్లు జరిగియన్నారు.

గడ్డిమందుతో రైతుల ఆందోళన

ఈ ఘటన సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు గొడవలు జరగకుండా భిక్కనూరు ఎస్సై అనిల్ నేతృత్వంలో పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు నిర్వహించారు.



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహాల్లో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

కామారెడ్డి, బతుకమ్మ :తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కల సాకారమైన పేద కుటుంబాల ఇళ్లలో ఈ నెల 8న 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి అధికారులకు సూచించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నూతనంగా నిర్మించుకున్న ఇళ్లలో దీపాలు వెలిగించి, లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాల మధ్య దీపావళి వేడుకలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో మంజూరైన 16,163 ఇందిరమ్మ ఇళ్లకు గాను ఇప్పటివరకు 3,768 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని వెల్లడించారు. పూర్తయిన ప్రతి ఇంటిలో ఈ వేడుకలు నిర్వహించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వేడుకల నిర్వహణకు ప్రత్యేక సూచనలు చేసారు– పూర్తయిన ప్రతి ఇందిరమ్మ ఇంటి ముందు 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' గుర్తుతో పాటు లబ్ధిదారుని పేరు, ఇంటి సంఖ్య, మంజూరు చేసిన సంవత్సరం, ప్రభుత్వం అందించిన రూ. 5 లక్షల ఆర్థిక సహాయం వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలి అని తెలిపారు.లబ్ధిదారులు కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి ముందు ప్రమిదలతో దీపాలు వెలిగించి పండుగను జరుపుకోవాలి అని కోరారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం అనువర్తనం ద్వారా వేడుకలకు సంబంధించిన చిత్రాలు, కుటుంబ సభ్యులతో దిగిన చిత్రాలను నమోదు చేయాలి అన్నారు ప్రతి గ్రామ పంచాయతీ, పురపాలక వార్డు పరిధిలో ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన నిర్మాణానికి ముందు, నిర్మాణం పూర్తయిన తర్వాత చిత్రాలతో ప్రదర్శన ఫలకాలను ఏర్పాటు చేయాలి.
ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి వారికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేయాలి.

సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం

ఈ కార్యక్రమానికి సంబంధించిన చిత్రాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచురించే సమయంలో #Indirammaindlu, #MaIndirammantloDeepavali అనే గుర్తింపు పదాలను ఉపయోగించాలని సూచించారు. జిల్లాలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరూ ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, సొంతింటి కల నెరవేరిన ఆనందాన్ని కుటుంబ సభ్యులతో కలిసి పంచుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి కోరారు.

జీరో చిట్టిల దందాలో సర్కార్ బడి సార్...

చిట్టిలపేరుతో రెండు కోట్ల వంచన
33 మందికి ఐపీ నోటీసులు

అతనిని నమ్మి చాలామంది బాధితులు తమ కష్టార్జితాన్ని అతనికి అప్పగించారు. ఇటీవలచిట్టీలు గడువు ముగిసినప్పటికీ, బాధితులకు చెల్లించాల్సిన అసలు, వడ్డీ డబ్బులుఇవ్వకుండా ఉండడంతో బాధితులు నిలదీశారు. అధికారిక అనుమతులు లేని ప్రైవేటు చిట్టీలవ్యాపారం పేరిట భారీ మోసానికి పాల్పడి , ఆపై బాధితులకు కోర్టు నుంచి ఐ పి దివాలా పిటిషన్నోటీసులు పంపించారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉంటూ బిజినెస్ అనే వ్యాపారంతోచిట్టీలు నడుపుతూ మోసం చేస్తున్న గురువునుసస్పెండ్ చేసి జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణమే క్రమశిక్షణ చర్యలుతీసుకోవాల్సిందిగా పలువురు కోరుతున్నారు

పెద్ద టాక్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు మార్కౌట్

మద్నూర్, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా డోంగ్లీ మండలం పెద్ద టాక్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మార్కౌట్ (స్థల పరిశీలన, గుర్తింపు) కార్యక్రమం నిర్వహించారు. జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు ఆదేశాల మేరకు శనివారం గ్రామంలోని లబ్ధిదారులు రిజవానబీ, సందీప్ గైక్వాడ్ ఇళ్లకు ఈ మార్కౌట్ ప్రక్రియను పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి విలాస్ గైక్వాడ్, గ్రామ ఉప సర్పంచ్ జాకీర్ ఖాన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి పండరి పాల్గొన్నారు. వారితో పాటు వార్డు మెంబర్లు షాదుల సాబ్, జిలానీ సాబ్, తరోటే సూర్యకాంత, అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదవ్ రావు పటేల్, సాయలు గోండ, సాధక సాబ్, అబ్దుల్ సాబ్, యూసుఫ్ సాబ్, ఫకీర్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.ఖ

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతాంగానికి బాసటగా నిలువాలి

బ్యాంకర్లతో సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఎస్.ఎల్.బి.సీ మార్గదర్శకాల మేరకు పంట రుణాలు లీషెడ్యూల్ చేయాలి

నిజామాబాద్ అర్బన్ , బతుకమ్మ : ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో జిల్లా రైతాంగానికి బ్యాంకర్లు బాసటగా నిలువాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచిం చారు. సమీక్షత జిల్లా కార్యాలయాల సముదా యంలో శుక్రవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశం జరిగింది. ఎల్ నినో వల్ల తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉన్న నేప థ్యంలో పంట రుణాల రీషెడ్యూల్, రైతులకు బ్యాం కుల ద్వారా అందించాల్సిన ఆర్థిక సహాయంపై ఈ సమావేశంలో చర్చించారు. ఎస్.ఎల్.బీ.సీ జారీ చేసిన తాజా మార్గదర్శకాల మేరకు జిల్లా రైతాం గానికి ప్రయోజనం చేకూరేలా బ్యాంకర్లు చొరవ చూపాలన్నారు. వ్యవసాయమే ప్రధాన ఆధారంగా ఉన్న నిజామాబాద్ జిల్లాలో ప్రస్తుత ప్రతికూల పరిస్థితుల్లో రైతులకు బ్యాంకర్లు బాసటగా నిలువా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బ్యాంకర్లతో సమన్వయము పెంపొందించుకుని అర్హులైన రైతులకు సకాలంలో రుణాల రీషెడ్యూల్, కొత్త



రుణాల పంపిణీ, అవసరమైన సహకారం అందేలా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశిం చారు. ప్రభుత్వంచే గుర్తించబడిన జిల్లాలోని 18 సాధారణ కరువు ప్రభావిత మండలాల్లో అర్హులైన రైతులకు పంట రుణాలను ఎస్.ఎల్.బీ.సీ మార్గద ర్శకాల ప్రకారం రీషెడ్యూల్ చేసి, 12 నెలల మారటోరియం కల్పించాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో రైతులకు కొత్తగా పంట రుణాలు సకాలంలో అంద జేసి, వారికి అండగా నిలవాలని సూచించారు. వర్షాభావం దృష్ట్యా యాసంగిలో వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేయాలని రైతులకు సూచించడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వరికి ప్రత్యామ్నాయంగా ఇతర అనువైన పంటలను సాగు చేసేందుకు ముందుకు వచ్చే రైతులకు పంట రుణాల రూపంలో అర్థిక వెసులుబాటు కల్పించా లన్నారు. పశువుల మేత అవసరాలను దృష్టిలో ఉంచుకుని పశుగ్రాస పంటల సాగును చేపట్టేందుకు ముందుకు వచ్చే వారికి కూడా రుణాలు అందిస్తూ ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. దీనివల్ల పాడి పశువుల ద్వారా రైతులు కరువు ప్రభావం నుండి కొంతవరకు బయటపడేం దుకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం సాధారణ కరువు ప్రాంతాలుగా గుర్తించిన జిల్లాలోని 18 మండలాలకే పరిమితం కాకుండా, ఇతర మండలాల్లో కూడా కరువు ప్రభావానికి గురైన రైతులు ఉన్నట్లయితే, వ్యవసాయ శాఖ అధికారులు వారిని గుర్తించి వివరాలు సమర్పించిన పక్షంలో, నిబంధనల ప్రకారం వారికి కూడా రుణాల రీషెడ్యూల్ ప్రయోజనాలు వర్తించేలా బ్యాంకర్లు చొరవ చూపాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజాగౌడ్, ఆర్.బీ.ఐ ప్రతినిధి రాములు, నాబార్డు డీ.డీ.ఎం ప్రవీణ్, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, వ్యవసాయ శాఖ ఏడీ వీరస్వామి, లీడ్ బ్యాంక్ మేనేజర్ కే.రాజు, అన్ని బ్యాంకుల జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమిష్టిగా కృషి

భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ఎల్ నినో నేపథ్యంలో నెలకొన్న ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా అధికార యంత్రాంగం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాదు నుంచి వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కీలక అంశాలపై సమీక్ష జరిపారు. పీఎం శ్రీ పాఠశాలల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. తాగునీటి సమస్యలు ఉత్పన్నమవ్వకుండా ప్రత్యేక కార్యాచరణతో తగు చర్యలు చేపట్టాలన్నారు. చేతిపంపుల మరమ్మత్తులు, పైప్ లైన్స్ లీకేజీలను అరికట్టడం వంటి పనులను చేయించాలన్నారు. ప్రస్తుతం జలాశయాలలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలను పూర్తిగా తాగు నీటి అవసరాల కోసమే వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. సింగూర్ రిజర్వాయర్లో సరిపడా నీటి నిల్వలు లేనందున నిజామాబాద్, మెదక్, కామారెడ్డి, సంగారెడ్డి జిల్లాలలో ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతూ రక్షిత మంచినీరు సరఫరా చేసేందుకు వీలుగా 4 జిల్లాలకు 120 కోట్ల రూపాయలు కేటాయించామని వెల్లడించారు. ఈ నిధులతో వ్యవసాయ బోరుబావులు అద్దెకు తీసుకోవడం, అవసరమైన చోట పైప్ లైన్ల మరమ్మతులు,



కొత్తగా పైప్ లైన్ల ఏర్పాటు, కొత్త బోర్ల తవ్వకం వంటి పనులను వేగంగా చేపట్టాలని సూచించారు.వీబీ జీరాంజీ పథకంలో భాగంగా ప్రస్తుత కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు పెద్ద ఎత్తున రైతు కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ ఏడాదిలోనే అత్యధికంగా ఇటీవల 5.38 లక్షల మంది కూలీలకు ఉపాధి పనులు కల్పించిన రికార్డు రావడం రాష్ట్రానికి గర్వకారణం అన్నారు. జలసిరి పనులను ఎక్కువగా చేపట్టడం వలన నీటి సంరక్షణకు కృషి చేయవచ్చన్నారు. ఆసరా పెన్షన్ల దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలించి అర్హుల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. రెండో విడత మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఇళ్లల్లో గృహప్రవేశం చేసిన లబ్ధిదారులతో కలిసి ప్రజాప్రతినిధులు, అధికారులు దీపావళి వేడుకల్లో పాల్గొనాలన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు, రైల్వే లైన్ల విస్తరణ, ఇతర అవసరాలకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి



వీసీ లో పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, అకోలా – డోన్ సెక్షన్ లో రైల్వే డబ్లింగ్ పనులకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేశామని సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. జిల్లాలో సిద్దాపూర్, మంచిప్ప రిజర్వాయర్ల నిర్మాణానికి అవసరమైన భూసేకరణను వేగవంతం చేశామని, అవార్డు పాసైన రైతులకు సత్వరమే డబ్బులు చెల్లించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసినందున ప్రజలకు తాగునీటి విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా కార్యాచరణతో ముందుకెళ్తున్నామని అన్నారు. రబీ సీజన్ లో రైతులు తమ బోరు బావుల్లో నీటి లభ్యత ఆధారంగా ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేసేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామ ని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రాజాగౌడ్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, రైల్వే శాఖ డివ్యూటీ చీఫ్ ఇంజనీర్ నవ్యశ్రీ, డీఆర్ఓ గీత, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జంటతో అసభ్యంగా ప్రవర్తించి . . . డబ్బు స్కూటీ లాక్కున్న నిందితుడి అరెస్టు

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నిర్మానుష్య ప్రాంతంలో తిరిగే జంటలను వేదించడం వారి వద్ద ఉన్న బంగారు నగలను, వాహనాలను లాక్కోవడంలో ఆరితేరిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. నిజామాబాద్ 5వ టౌన్ ఎస్సై సునీల్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ నగరంలోని న్యాల్ కల్ రోడ్డులో గల స్మార్ట్ సిటీ వెంచర్‌లో ఒక మహిళ తన కాబోయే భర్తతో ఉన్న సమయంలో అక్కడికి వచ్చిన ముగ్గురు వ్యక్తులు మద్యం సేవిస్తూ మహిళను వేధించి, ఆమె చేయి, చున్నీని లాగి అసభ్యంగా ప్రవర్తించారు. అంతేకాకుండా, వారి వద్ద ఉన్న రూ.4,000 నగదుతో పాటు స్కూటీని బలవంతంగా లాక్కొన్న సంఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు 5వ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. ఈ కేసులో



దర్యాప్తు చేపట్టిన ఎస్సై సునీల్ నిందితులైన గోడనే గణేష్, ప్రమోద్, పరమేశ్వర్‌లలో ప్రధాన నిందితుడైన గోడనే గణేష్‌ను శుక్రవారం అరెస్టు చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మిగతా నిందితుల ఆచూకీ కోసం దర్యాప్తు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.గోడనే గణేష్ పై గతంలోనూ చాలా కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. పోలీసు యూనిఫాం ధరించి దోచుకున్న కేసుతో పాటు నకిలీ కరెన్సీ, బలవంతపు వసూళ్ళకు గణేష్ సూత్రధారి అని తెలిసింది.

మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపిన మున్నూరు కాపు సంఘం నాయకులు

హైదరాబాద్, బతుకమ్మ : మున్నూరు కాపు సంఘం ఆ త్మగౌరవ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 కోట్లు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ టీపీసీసీ అధ్య క్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను పలువురు మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మున్నూరు కాపు సామాజిక వర్గం ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ రావు, నరాల రత్నాకర్, గాలి అనిల్ కుమార్, కోలగాని మహేష్,తదితరులు పాల్గొన్నారు.



చెరువులో మునిగి తండ్రి కూతురు దుర్మరణం

కామారెడ్డి, బతుకమ్మ కామారెడ్డిజిల్లా లింగాయపల్లి–కొట్టాలపల్లి శివారులో విషాద ఘటన చోటుచేసుకుంది. కొట్టాలపల్లి చెరువు వద్ద పూజా కార్యక్రమం అనంతరం దిష్టి సామాగ్రీ నీటిలో పారవేసే క్రమంలోప్రమాదవశాత్తు నీటిలో మునిగి తండ్రి సుంకరి పెద్ద నర్సింలు (65), కుమార్తె రజిత (30) మృతి చెందారు. ఈ సంఘటన గురువారం రాత్రి జరిగింది. శుక్రవారం ఈవిషయం వెలుగులోకి వచ్చింది. లింగాయిపల్లికి చెందిన సోమిశేట్టి మల్లేషంకు రెండేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు.అతనికి గురువారం రాత్రి దిష్టి తీసిన అతని భార్య రజిత, తన తండ్రి బేక్రియాల్ కుచెందిన పెద్ద నరసయ్య పూజల అనంతరం చెరువులో దిగి దిష్టి సామాగ్రిని నిమజ్జనంచేస్తుండగా అది లోతు ఉంది తండ్రి , కూతురు నీట మునిగి చనిపోయినట్టు తెలిసింది.ఈఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుదేవునిపల్లి ఎస్ఐ రంజిత్ తెలిపారు.

నిబంధనల మేరకే ఇసుక రవాణాకు అనుమతులు

సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ అర్బన్ , బతుకమ్మ : జిల్లాలోని వివిధ క్వారీల నుండి నిబంధనలకు అనుగుణంగానే ఇసుక రవాణాకు అనుమతించడం జరు గుతోందని, ఈ విషయంలో ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి ఇసుక సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, మైనింగ్, ఇంజినీరింగ్ తదితర శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇసుక రీచ్ లను క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ ద్వారా ఇసుక కేటాయింపులు జరగాలని, ఇసుక రవాణా విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాల్సిన బాధ్యత సం బంధిత శాఖల అధికారులదేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలను తూచ తప్పకుండా అమలయ్యేలా చూడాలని, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పని చేస్తూ అక్రమాలకు తావు లేకుండా కట్టుదిట్టంగా వ్యవహరించా లన్నారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, జవహర్ నవోదయ విద్యాలయం భవన సముదా యాల నిర్మాణాలకు అవసరమైన ఇసుక నిల్వలను నిర్దేశిత ఇసుక రీచ్ ల నుండి తరలించేందుకు అనుమతించినందున ఆటంకాలు లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజాగౌడ్, సబ్ కలె క్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఆర్ఓ గీత, నిజామాబాద్, బోధన్ ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, మైనింగ్ అధికారి బాలు, రెవెన్యూ, ఇంజినీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

దాస్‌నగర్‌లో 2మెగావాట్ల పిఎంకుసుమ సౌర విద్యుత్ ప్లాంట్ సింక్రనైజేషన్

ప్రారంభించిన ఎస్ఈ (ఆపరేషన్స్) రాజేశ్వర్ రావు



మాక్లూర్ , బతుకమ్మ :నిజామాబాద్జిల్లా మాక్లూర్ మండలం సింగంపల్లి గ్రామ పరిధిలోని దాస్ నగర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు అనుసం ధానంగా, రైతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2 మెగావాట్ల సామర్థ్యం గల పీఎం కుసుమ సోలార్ పవర్ ప్లాంట్‌ను విజయవంతంగా గ్రిడ్‌కు సింక్రనైజేషన్ చేసి ఎస్ఈ (ఆపరేషన్స్)పి.వి. రాజేశ్వర్ రావు ప్రారం భించారు. శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఇ మాట్లాడుతూ, పునరుత్పాదక ఇంధన వనరుల వినియో గాన్నిప్రోత్సహించడంలో సౌర విద్యుత్ ప్లాంట్ కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పీఎం కుసుమ పథకం ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తిపెం పొందించడం తో పాటు, వ్యవసాయ రంగానికి అవసరమైన విద్యుత్ సరఫరావ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి అవకాశం ఉంటుం దని పేర్కొన్నారు.ఈ 2 మెగావాట్లసౌర విద్యుత్ ప్లాంట్‌ను దాస్ నగర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు అనుసంధానం చేయడంద్వారా స్థానిక విద్యుత్ పంపిణీ వ్యవస్థ కు అదనపు సౌర విద్యుత్ అందుబాటులోకిరానుంది. ప్లాంట్‌ను విజయవంతంగా గ్రిడ్‌తో సింక్రనైజేషన్ చేయడం ద్వారా సౌరవిద్యుత్ ఉత్పత్తి ప్రారంభించడం విశేషం. ఈ కార్యక్రమంలో డీఈ/టెక్నికల్, డీఇ కన్స్ట్రక్షన్/నిజామాబాద్, డీఈఈ/ఆపరేషన్స్/ నిజామాబాద్, ఏడీఈ/ఆపరేషన్స్/నందిపేట్, ఏడీఈ/హెచ్‌టీ మీటర్స్/ని జామాబాద్, ఏఈ/ఆపరేషన్స్/మాక్లూర్సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌తో అర్బన్ ఎమ్మెల్యే భేటీ



ఇందూరు, బతుకమ్మ:నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో భేటీ అయ్యారు. ఆయా శాఖల వారిగా కొనసాగుతున్న పనులపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా ఆర్‌అండ్ బీ,?పబ్లిక్ హెల్త్,కార్పొరేషన్,మహిళా శిశు సంక్షేమ శాఖ తదితర ఉన్నతాధి కారులతో ఆయా పనుల పురోగతి తెలుసుకున్నారు. అంగన్వాడీ లో శాశ్వత భవనాలు,రాజీవ్ గాంధీ విగ్రహం నుంచి రోడ్డు పనులు, కళాభారతి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్,?ఇంటిగ్రేటెడ్ పాఠశాల కు స్థలసేకరణ తదితర అంశాలపై చర్చించారు. వీరితో పాటు మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ ఉన్నారు.

అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నగరంలోని అన్ని డివిజన్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనా రాయణ తెలిపారు. నగరంలోని 17,19వ డివిజన్ల లో శుక్రవారం రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటా డుతూ... ఇటీవల నిర్వహించిన కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో ప్రతి డివిజన్ కు 20 లక్షల కేటాయించిన విషయం తెలిసిందేనన్నారు. ఆ నిధులతో ప్రతి డివిజన్లో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని పేర్కొ న్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ తో పాటు ఆయా శాఖల ఉన్నతా ధికారులతో సమావేశం నిర్వహించి ఇందూరు అభివృద్ధి పై చర్చిం చానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన మూడేళ్లలో ఎమ్మెల్యే ఫండ్ ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని గుర్తు చేశారు. కార్పొరేషన్ లో ఉన్న బడ్జెట్ తో పనులు ప్రారంభిస్తున్నామన్నారు. ఇందూరులో బీజేపీ గెలిచిందని నిధులు కేటాయించడం లేదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో మేయర్ ఉమారాణి, కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మినా రాయణ, చింతా ప్రసూన,పసునూరి రాము, మమత శివ, మాయావార్ సాయిలు,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డు కూతురికి షూటింగ్‌లో కాంస్యం



సదాశివనగర్, బతుకమ్మ : హోంగార్డు కూతురు రాష్ట్ర స్థాయి ఎస్ జీఎఫ్ ఐ షూటింగ్ చాంపియన్ షిప్ లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో కాంస్యం సాధించి సత్తా చాటింది. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న పెరమ్ స్వామి (హెచ్.జి 530) చిన్న కుమార్తె పెరమ్ అక్షిత 70వ రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్‌ఐ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించింది. ఈ విజయంతో జాతీయ స్థాయి షూటింగ్ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించింది. ప్రస్తుతం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న అక్షిత సాధించిన ఈ విజయం పట్ల కామారెడ్డి జిల్లా పోలీస్ అధికారులు, సదాశివనగర్ పోలీస్ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి మరిన్ని పతకాలు సాధించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్, సదాశివ నగర్ పోలీస్ సిబ్బంది ఆకాంక్షించారు.



ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులరరైజ్ చెయ్యాలి

నిరవధిక సమ్మెకు తెలంగాణ ప్రజా ఫ్రంట్ సంపూర్ణ మద్దతు

టీ పీ ఎఫ్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ గుమ్మడి కొమురయ్య



పెద్దపల్లి ప్రతినిధి, బతుకమ్మ :తెలంగాణ రాష్ట్రంలో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం) పరిధిలో పనిచేస్తున్న వేలాది మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చెయ్యాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ గుమ్మడి కొమురయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎన్ హెచ్ ఎం దీక్ష శిబిరాన్ని సందర్శించిన ఆయన తమ న్యాయమైన హక్కుల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మెకు తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీ పీ ఎఫ్) పెద్దపల్లి జిల్లా కమిటీ సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తోం దని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం అనేక దఫాలుగా ఆందోళనలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించకపోవడం విచారకరమన్నారు . 2024లో వేతన బకాయిల కోసం, కనీస వేతనాలు, రెగ్యులరైజేషన్ కోసం ఉద్యోగులు ఆందోళనలు నిర్వహించారని . 2026 ఫిబ్రవరిలో కూడా పెండింగ్ వేతనాలు, కనీస వేతనాల కోసం నిరసన తెలిపారన్నారు. అయినప్పటికీ నేటికీ ఉద్యోగులు తమ హక్కుల కోసం సమ్మె చేయాల్సిన పరిస్థితి మిగిలిందని ఏద్దేవా చేశారు. టీపీఎఫ్ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ పులిపాక రవీందర్ మాట్లాడుతూకరోనా మహమ్మారి సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు వైద్య సేవలందించిన ఉద్యోగులు నేడు ఉద్యోగ భద్రత లేకుండా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాల్లో పనిచేయడం అన్యాయమన్నారు . ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న వీరికి తగిన వేతనాలు, ఆరోగ్య భద్రత, సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. వారు చేస్తున్న సమ్మె వారి న్యాయమైన డిమాండ్లు 1. నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులందరినీ అర్హతలు, నిబంధనల ప్రకారం రెగ్యులరైజ్ చేయాలి. 2. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి. 3. ఉద్యోగుల వేతనాలను ప్రతినెలా సకాలంలో చెల్లించాలి. 4. ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి. 5. పెండింగ్ వేతనాలు, పీఆర్ సీ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. 6. ఆరోగ్య బీమా, జీవిత బీమా సౌకర్యాలు కల్పించాలి. 7. మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలి. 8. వార్షిక ఇంక్రిమెంట్లు, ఇతర సర్వీసు ప్రయోజనాలు కల్పించాలను తెలంగాణ ప్రభుత్వం వెంటనే పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయాలంటే అందులో పనిచేసే ఉద్యోగుల జీవితాలకు భరోసా కల్పించాలన్నారు . ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా సమ్మెను అణచివేయాలని చూడటం వల్ల ప్రజారోగ్య సేవలకు కూడా నష్టం వాటిల్లుతుందని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల జేఏసీ నాయకులతో చర్చలు జరిపి, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు . కేవలం హామీలతో కాలయాపన చేయకుండా స్పష్టమైన ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ తరపున ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ డిస్ట్రిక్ట్ మెంబర్ కె. రాజు, ఏన్ హేచ్ ఎం సంఘ నాయకులు స్వైలాబ్ రాణి, నర్మదా, రవళి, మేఘమాల, కొమురయ్య, శ్రావణ్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం కనీస వేతనాల జీవోలను సవరించాలి

సిఐటియు డిస్ట్రిక్ట్ సెక్రటరీ ఎరవెల్లి ముత్యంరావు.



పెద్దపల్లి ప్రతినిధి, బతుకమ్మ : పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరల్లో కార్మికుల కుటుంబాల బ్రతుకులు దుర్భరంగా మారాయని, వెంటనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలపరిమితి ముగిసిన జీవోను సవరించాలని సిఐటియు డిస్ట్రిక్ట్ సెక్రటరీ ఎరవెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సిఐటియు ఆఫీస్ లో డిస్ట్రిక్ట్ ఆఫీస్ బేరర్స్ మీటింగ్ వేల్పుల కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించారు . ఈ మీటింగ్ లో నవంబర్ 10న జరిగే కాంట్రాక్టు కార్మికుల చలో హైదరాబాద్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్సిఎల్, బసంత నగర్ సిమెంటు కంపెనీ,రైల్వే, ఆయిల్, బ్యాంకులు తదితర పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వర్తించే జీవో ను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే సవరించి, కనీస వేతనం నెలకు రూ.42,000గా నిర్ణయించాలన్నారు. పిఎఫ్, బోనస్, ఈఎస్ఐ పై ఉన్న సీలింగ్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 10న సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సెంట్రల్ లేబర్ కమిషనర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో మన జిల్లాలోని కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు వర్తించే జీవోను కేంద్ర బిజెపి ప్రభుత్వం 2017 లో ప్రకటించిందని దాని కాలపరిమితి 2022తో ముగిసిందని, కాల పరిమితి ముగిసి 4 సంవత్సరాలు పూర్తయిన జీవోను సవరించకుండా వేతనాలు పెంచకుండా కాంట్రాక్ట్ కార్మికులను శ్రమదోపిడికి గురి చేస్తుందన్నారు . నెలకు రూ.42 వేల కనీస వేతనంగా నిర్ణయించి కాంట్రాక్టు కార్మికుల కు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. యజమానుల లాభాలపై లేని సీలింగును కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన పిఎఫ్, ఎస్ఐ, బోనస్ లపై సీలింగ్ విధించడం అన్యాయమని అందుకే వాటిపై ఉన్న సీలింగును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 10న జరిగే చలో హైదరాబాదులో సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్ సీల్, బసంత్ నగర్ సిమెంట్ కంపెనీ, రైల్వే, ఆయిల్ తదితర పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి ,ఉపాధ్యక్షులు ఎన్. బిక్షపతి, సహాయ కార్యదర్శులు ఎం, రామాచారి సిపెల్లి రవీందర్, తాండ్ర అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

గాయత్రీ కాలేజీ విద్యార్థినికి యూత్ పార్లమెంట్ 2027లో తృతీయ స్థానం

గోదావరి ఖని , బతుకమ్మ వికసిత భారత్ యువజన పార్లమెంట్ 2027 కార్యక్రమంలో పాల్గొన్న గాయత్రీ డిగ్రీ అండ్ పీజీ కాలేజీకు చెందిన విద్యార్థిని హరిప్రియ స్టేట్ లెవల్ లో తృతీయ స్థానం సాధించింది . శుక్రవారం గోదావరిఖనిలోని యూనివర్సిటీ పీజీ కళాశాలలో నిర్వహించిన వికసిత్ భారత్ యువజన పార్లమెంట్ -- 2027 ఒకే దేశం బిఒకే ఎన్నికలు (ఓ. ఎన్. ఓ. ఈ) కార్యక్రమం లో పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు చెందిన పది మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈ కళాశాలకు చెందిన పది మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా చర్చల్లో పాల్గొని, భారతదేశంలో ఒకే దేశం -- ఒకే ఎన్నికల విధానాన్ని అమలు చేయడం వల్ల కలిగే ప్రాముఖ్యత, ప్రయోజనాలు, ఎదురయ్యే సవాళ్లపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు.ఇందులో విద్యార్థులు ఇచ్చిన వివరణలను పరిగణలోకి తీసుకొని ప్రధాన అభిప్రాయాలను ఎంపిక చేయగా అందులో గాయత్రి కాలేజీ విద్యార్థిని హరిప్రియ స్టేట్ లెవల్లో తృతీయ స్థానం సాధించింది.హరిప్రియను కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, లెక్చరర్లు హరిప్రియ,గాయత్రీలను అభినందించారు.



హత్య?హత్యాయత్నం కేసులలో

ఒకరికి రెండు జీవిత కారాగార శిక్షలు

నిజామాబాద్ నాల్గవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి దారావత్ దుర్గా ప్రసాద్

నిజామాబాద్ లీగల్,బతుకమ్మ : ఒకరిని హత్య చేసి మరో ముగ్గురిపై హత్యాయత్నం చేసిన కేసులలో నిందితుడికి న్యాయస్థానం రెండు జీవితకారాగర శిక్షలు విధిస్తూ శిక్ష విధించింది. నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన మచ్చ లక్ష్మి (42) ని కత్తెరతో పొడిచి చంపిన నేరానికి కోటగిరి గంగదాస్(43) కు జీవిత కారాగార శిక్ష విధిస్తూ నిజామాబాద్ నాల్గవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి దారావత్ దుర్గా ప్రసాద్ తీర్పు చెప్పారు. మరో కేసులో లక్ష్మి కూతురు మచ్చ గౌతమి పై మరో ముగ్గురిపై హత్యాయత్నం చేసిన నేరాలకు మరో జీవిత కారాగార శిక్ష విదిస్తూ నిజామాబాద్ నాల్గవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి దారావత్ దుర్గా ప్రసాద్ శుక్రవారం తీర్పును వెలువ రించారు. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ రజని తెలిపిన తీర్పు వివరాలు ప్రకారం మచ్చ లక్ష్మి ఆమె కూతురు మచ్చ గౌతమి, చెట్పల్లి శోభ, చెట్పల్లి బోజేశ్వర్, చెట్పల్లి నాగరాజు, కాందరి శ్రీనివాస్, గంగదాస్ ఆయన భార్య మణి చుట్టుపక్కల వారు. గంగదాస్, మణి ల మధ్య సంసారం విషయంలో భేదాభిప్రాయాలు ఉండేవి. ఈ విషయంలో మచ్చ లక్ష్మి నాగరాజు శోభ బోజేశ్వర్ శ్రీనివాస్ ఇతరులు గంగదాస్ కు నచ్చ జెప్పే వారు. భార్యను మంచిగా చూసుకోవాలని శరీరక మానసిక భాధలకు గురి చేయవద్దని కోరేవారు. ఇద్దరు కొడుకులు ఉన్నారు భార్యను పిల్లలను సంతోషంగా ఉంచి ఆనందంగా ఉండాలని కోరేవారు.అయిన అతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు పైగా భార్యను చిత్రవ దలకు గురిచేసేవాడు.భర్త పెట్టె బాధలు భరించ లేని మణి మచ్చ లక్ష్మితో పాటు ఇతరులను ప్రా దేయపడి ఒక పరిష్కారం సూచించాలని కోరిం ది.కాలోని పెద్దలందరు భార్యభర్తల మధ్య మధ్య వర్తిత్వం నేరపి ఇగ కలిసి ఉండే పరిస్థి తులు లేవనే నిర్ధారణకు వచ్చారు. భార్యభర్తల అంగీకారంతో కాలోని వాసుల మధ్యనే 2023 విడాకుల కాగితం రాసుకుని వేరువేరుగా ఉంటు న్నారు. మా భార్యభర్తలం విడిపోవడా నికి ముఖ్య కారణం లక్ష్మితో పాటు ఇతరులు అని పగ పెంచుకున్న గంగ దాస్ వారిని చంపివేయాలని అనుకుని 2025 సెప్టెంబర్ 2న ఉదయం తాను తెచ్చు కున్న కత్తెరతో లక్ష్మి ని పొడిచి హత్య చేసే ప్రయత్నం చేయగా ఆమె కూతు రు గౌతమి అడ్డుపడడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. ఇదే అదునుగా బావించిన అతను లక్ష్మి ని కత్తెరతో పొడిచి తీవ్రంగా గాయపం చాడు. అడ్డుకోబోయిన శోభ నాగరాజు లను కత్తెరతో పొడిచి హత్యాయత్నం చేశాడు. గాయ పడిన వారి అరుపులకు చుట్టుపక్కల వారు రావ డంతో పరుగులు తీసుకొని పోతు పోతు మధ్యలో బోజేశ్వర్ పై కత్తెరతో పొడిచి హత్యాయత్నం చేశాడు.తీవ్రంగా గాయపడిన లక్ష్మిని ఇతరులను కాలోనివాసులు అంబులెన్సు లో నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి చేర్పించారు. వైద్య చికిత్స పొందుతూ లక్ష్మి రాత్రి మరణించింది.పై నేర అభియోగాలు కోర్టు నేర న్యాయ విచారణలో రుజువు కావడంతో గంగదాస్ కు హత్య నేరంకు గాను జీవిత





అదనపు జిల్లా సెషన్స్ జడ్జి దారావత్ దుర్గా ప్రసాద్

ఖైదుతో పాటు పదివేల రూపాయల జరిమానా,నలుగురిపై హత్యయత్నం చేసిన నేరంకు గాను మరో జీవిత ఖైదుతో పాటు పదివేల రూపాయల జరిమానా విదిస్తూ జడ్జి దుర్గా ప్రసాద్ తీర్పు చెప్పారు. జరిమానాలు చెల్లించకుంటే అదనంగా మూడు సంవత్సరాల చొప్పున సాధారణ జైలుశిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. శిక్షలన్నీ ఏకకాలంలో అనుభవించాలన్నారు.

ఉరి శిక్ష విధించాలని కోరిన గంగదాస్

కోర్టు హాల్ లో సమక్షంలో తీర్పు చదివిన జడ్జి దుర్గా ప్రసాద్ గంగదాస్ ను ఉద్దేశిస్తూ మీపై హత్య, హత్యాయత్నం నేరాలు రుజువు అయినాయి.చట్ట ప్రకారం ఉరి శిక్ష,జీవిత కారాగార శిక్ష విధించే అవకాశం ఉన్నది ఏమైనా చెప్పుకునేది ఉన్నదా అని అడగగా తనకు ఉరి శిక్షనే ఖరారు చేయన్నాడు. అందుకు స్పందించిన జడ్జి అత్యంత క్రూరమైన హత్య నేరాలలో మాత్రమే ఉరి శిక్ష ఉంటుందని తెలిపి జీవిత కారగార శిక్షలు విదిస్తున్నట్లు తెలిపారు.

వైద్య కళాశాలలో
భగవాన్ ధన్వంతరి జయంతి వేడుకలు



ఇందూర్, బతుకమ్మ : నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో భగవాన్ ధన్వంతరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు జిల్లా ఆయుష్ ఇంచార్జ్ డాక్టర్ గంగాదాస్ తెలిపారు. ధన్వంతరి విగ్రహానికి వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణమోహన్ పూలమాలవేశారు ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల వైద్యులు విగ్రహ దాత డాక్టర్ ?స్వామి, ఆయుర్వేద వైద్యులు డాక్టర్ శ్రీవాణి , జ్యోత్స్న, అరవింద్, విజయభాస్కర్, రామకృష్ణనాయనా, ఉమా, ఆర్ బి ఎస్ కే ఎన్ ఆర్ హెచ్ ఎం డిపిఎం వందన, ఆయుష్ ఫార్మసిస్ట్ న్యావనంది పురుషోత్తం, సామాజిక కార్యకర్తలు కొట్ట రమేష్, రాజేందర్, శ్రీనివాస్ గౌడ్, ఆయుష్ పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గంగాదాస్ మాట్లాడుతూ క్షీరసాగర మధనం దేవతలు రాక్షసులు కలిసి క్షీరసాగరాన్ని మదించినప్పుడు చివరిగా చేతిలో అమృత కలశంతో ధన్వంతరి శ్రీమహావిష్ణువు అవతారంలో ఆవిర్భవించారు. ఆర్ఎంపీ వైద్యులు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన
బీసీ సంక్షేమ సంఘం నాయకులు



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : హైదరాబాద్ మహానగరంలో బిసి ఆత్మగౌరవ భవనాల నిర్మాణ కొరకు ప్రతి ఒక్క బీసీ కులానికి ఐదు కోట్ల చొప్పున దాదాపు 88?కోట్లు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజామాబాద్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ధన్యవాదములు తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో బీసీల కొరకు ఒక ఆత్మ గౌరవ భవనం ఏర్పాటు అనేది నిజంగానే బీసీలందరూ గర్వంగా తలెత్తుకునే విధమైన కార్యక్రమమని బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు. నిజామాబాద్ నగరంలోని కేర్ డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ప్రభుత్వానికి ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. బీసీల అభ్యున్నతి కొరకు ఇలానే పాటుపడాలని బీసీలకు ప్రభుత్వాలు వెన్నుదన్నుగా ఉంటే ముందుకు సాగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొయ్యాడ శంకర్,సాయి బసవ,పోతుగంటి గంగాధర్,దేశాయి గంగాధర్,సత్యనారాయణ,హనుమాండ్లు పాల్గొన్నారు.

భారతీయ హిందూ పరిషత్ అంతర్జాతీయ సంస్థ
నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా మార్క అరవింద్ గౌడ్

తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ కోల శివరామకృష్ణ

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : భారతీయ హిందూ పరిషత్ అంతర్జాతీయ సంస్థ ఆధ్వ ర్యంలో ధర్మ పరిరక్షణ, సనాతన ధర్మ ప్రచారం, గోసేవ, గోరక్షణ, దేవాలయాల అభివృద్ధి, హిం దూ సంప్రదా యాల పరిరక్షణ వంటి ధార్మిక,సా మాజిక సేవా కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతోం ది.ఈ క్రమంలో నిజా మాబాద్ జిల్లాలో ధార్మిక కార్యక్రమాల పట్ల ఆసక్తి చూపుతూ ధర్మసేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న మార్క అరవింద్ గౌడ్ సేవలు, అంకి తభావాన్ని గుర్తిం చి, భారతీయ హిందూ పరిషత్ అంతర్జాతీయ సంస్థ నిజామాబాద్ జిల్లా అధ్యక్షు డిగా ఆయనను నియమించారు. ఈ నియామ కానికి తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ కోల శివరామ కృష్ణ



అధికారికంగా ఆమోదం తెలిపారు.ఈ సంద ర్భంగా మార్క అరవింద్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యత లు అప్పగించిన సంస్థ నాయకత్వానికితెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ కోల శివరామకృష్ణకి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తానని పేర్కొన్నారు.నిజామాబాద్ జిల్లాలో భారతీయ హిందూ పరిషత్ సంస్థను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేస్తూప్రతి మండలంలో సంస్థ కార్యకలాపాలను విస్తరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే సమాజంలో ఐక్యత,సేవా భావం,ధార్మిక చైతన్యాన్ని పెంపొందిస్తూ పేదలకు సహాయం, సామాజిక సేవా కార్యక్రమాలు, దేవాలయాల పరిరక్షణ వంటి అంశాల్లో సంస్థ సభ్యుల సహకారంతో ముందుకు సాగుతానని తెలిపారు. జిల్లాలోని ధార్మికమానులు, యువత, సేవాభావం కలిగిన ప్రతి ఒక్కరూ సంస్థలో భాగస్వాములై ధర్మసేవా కార్యక్రమాలకు సహక రించాలని కోరారు. ఈ నియామకం ద్వారా నిజామాబాద్ జిల్లాలో భారతీయ హిందూ పరిషత్ అంతర్జాతీయ సంస్థ కార్యకలాపాలు మరింత విస్తరించి, ధార్మిక, సామాజిక సేవా కార్యక్ర మాలకు కొత్త దిశ లభిస్తుందని సంస్థ నాయకత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

ఆలయంలో దొంగల బీభత్సం..

ఇందల్వాయి నవంబర్ 6 బతుకమ్మ ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో దొంగలు బీభత్సం సృష్టించారు. ఆలయంలోకి ప్రవేశించిన గుర్తుతెలియని వ్యక్తులు గర్భగుడి తాళాలను పగలగొట్టి చోరీకి పాల్పడినట్లు గుర్తించారు.రోజువారీగా ఆలయంలో పనిచేసే గంగారం శుక్రవారం తెల్లవారుజామున ఆలయానికి చేరుకుని చూడగా గర్భగుడి తాళాలు పగలగొట్టి ఉండటాన్ని గమనించాడు. వెంటనే కుల పెద్దమనిషి తుమ్మల సత్తయ్యకు సమాచారం అందించడంతో ఆయన ఆలయానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం ఆలయంలో దొంగతనం జరిగిన విషయాన్ని ఇందల్వాయి ఎస్సై బి సుమలతకు ఫోన్ ద్వారా తెలియజేశారు.సమాచారం అందుకున్న ఎస్సై సుమలత పోలీసు సిబ్బందితో కలిసి ఆలయానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీమ్‌ను రప్పించి వేలిముద్రలను సేకరించారు. అనంతరం కుల పెద్దమనుషులను పిలిపించి ఆలయంలో జరిగిన ఘటనకు సంబంధించిన వివరాలను





అడిగి తెలుసుకున్నారు. ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల గురించి కూడా ఆరా తీశారు. సీసీ కెమెరాలు పనిచేయకపోవడం దర్యాప్తునకు ప్రతికూలంగా మారిందని ఎస్సై పేర్కొన్నారు.పోలీసులు ఆలయ పెద్దమనుషుల సమక్షంలో ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై సుమలత తెలిపారు. ఆలయంలో చోరీకి పాల్పడిన దుండగులను గుర్తించేందుకు పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

చిరుతపులి
సంచారం
అప్రమత్తంగా
ఉండాలన్న అధికారుల

భీమ్ గల్, బతుకమ్మ :మండలంలోని బడా భీమ్ గల్ శివారులో చిరుతపులి సంచారం చేస్తోందన వార్త స్థానికంగా కలకలం రేపింది. చిరుత పులి పిల్ల సంచరిస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. వేల్పూర్ దిశ నుండి చిరుత బడా భీమ్ గల్ శివారులో ప్రవేశించి, పొలాలు, తోటల గుండా సంచరించి వెళ్లినట్లు తెలియవచ్చింది .చిరుతపులి పిల్ల సంచారం దరిమిల స్థానికులు, చుట్టూ గ్రామాల రైతులు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక అధికారులు కోరారు.

ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ...

రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ మండల కేంద్రంలోని కొండాపూర్ గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ సాయిలు చేతుల మీదుగా దూడలకు ఉచిత నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. మూడు నెలలలోపు దూడలకు ఉచిత నట్టల నివారణ మందులను పంపిణీ చేయడం జరిగిందని పశు వైద్యులు డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాషా, అటెండర్ గంగారాం, పశువుల పెంపకందారులు తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండలం సులేమాన్ నగర్ గ్రామానికి చెందిన బీజేపి మాజీ బూత్ అధ్యక్షులు మూడ్ బాబునాయక్ రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బీజేపీ నాయకుల ద్వారా తెలుసుకున్న బాన్సువాడ నియోజకవర్గ బీజెపి నాయకులు ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ వేంటనే స్పందించి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చి ఆసుపత్రి మందుల కొరకు 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి ప్రతినెల టాబ్లెట్స్ కొరకు సహాయం అందిస్తానని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ ఇందూరు జిల్లా కార్యవర్గ సభ్యులు వంకరి రామరాజు, ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు బేగరి శివప్రసాద్, రుద్రూర్ మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ, మండల ప్రధాన కార్యదర్శిలు ఏముల గజేందర్, వడ్ల సాయినాథ్, నర్సింగ్, బాలాజీ, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మెండోరాలో వేగవంతంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి..

-ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్



భీమ్ గల్ మండలంలోని మెండోరా గ్రామంలో ఇదివరకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా జరిగిందని ఎంపీడీఓ సంతోష్ కుమార్ అన్నారు. సూతనంగా మంజూరైన 5 ఇందిరమ్మ ఇళ్లకు శుక్రవారం భూమి పూజను ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి దశలో 43 ఇండ్లు మంజూరు చేస్తే మొత్తం పూర్తి చేసినందుకు గ్రామ ప్రజా ప్రతినిధులను ఆయన అభినందించారు..పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఒక వరమని, పేదలకు సొంతయింటి కల నెరవేరుతుందని తెలిపారు. లబ్ధి దారులు వెంటనే పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తయ్యే విధింగా చర్యలు తీసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రమేష్, వార్డ్ సభ్యులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు

పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ



భీమ్ గల్, బతుకమ్మ పశువుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా మండలంలోని పిప్రి గ్రామంలో శుక్రవారం పశువులకు నట్టల నివారణ మందులు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. భీమ్ గల్ పశువైద్య ఆరోగ్య సిబ్బంది బృందం ఆధ్వర్యంలో గ్రామంలోని ఆవులు, చిన్న దూడలు తదితర పశువులకు నట్టల నివారణ మందులను వేశారు. ఈ సందర్భంగా పశువైద్యులు గ్రామానికి చేరుకొని పశువుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, నట్టల నివారణ మందుల ప్రాధాన్యతను రైతులకు వివరించారు. పశువుల కడుపులో నట్టలు ఉండటం వల్ల జీర్ణక్రియ దెబ్బతినడం, బరువు తగ్గడం, పాల దిగుబడి తగ్గడం, ఎదుగుదల మందగించడం వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. అందువల్ల పశువులకు నిర్ణీత వ్యవధిలో పశువైద్యుల సూచనల మేరకు నట్టల నివారణ మందులు వేయించాలని సూచించారు.పశువుల పాకలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, శుభ్రమైన నీరు, నాణ్యమైన పశుగ్రాసం అందించాలని, దూడల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరిగెల జనార్ధన్, వీడీసీ సభ్యుడు గంగారం, గ్రామస్తులు, రైతులు, పశువైద్యులు, ఆరోగ్య సిబ్బంది బృందం పాల్గొన్నారు.

ప్రజా సేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చా...

- వ్యాపార రంగంలో తనకంటూ గుర్తింపు...

- కేసీఆర్ ను మళ్లీ సీఎం చేయడమే లక్ష్యం...

- బీఆర్ఎస్ నాయకులు మోరల్ శ్రీనివాస్...





రుద్రూర్, బతుకమ్మ : బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ రాజకీయాల్లో ప్రస్తుతం ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఒకప్పుడు బీఆర్ఎస్ పార్టీకి బలమైన రాజకీయ కంచుకోటగా పేరొందిన బాన్సువాడలో పార్టీని తిరిగి పూర్వవైభవం దిశగా తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త, దేశాయిపేట్ గ్రామానికి చెందిన మోరల్ శ్రీనివాస్ రాజకీయ ప్రవేశం, పార్టీలో ఆయన చురుకైన కార్యకలాపాలు స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ప్రజా సేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చానని మోరల్ శ్రీనివాస్ పేర్కొన్నారు. గత కొన్ని నెలల క్రితం బాన్సువాడ నియోజకవర్గంలోని దేశాయ్ పేట్ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మోరల్ శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా భారీ సంఖ్యలో అనుచరులు, అభిమానులు ఆయన వెంట తరలి రావడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపింది. బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధిపై తపనతో ముందుకు సాగుతున్న నాయకుడు మోరల్ శ్రీనివాస్. వ్యాపార రంగంలో విజయవంతమైన వ్యాపారవేత్తగా ఎదిగి, ఇప్పుడు ప్రజాసేవలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు.

- కేసీఆర్ ను మళ్లీ సీఎం చేయడమే లక్ష్యం...

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి పూర్వంవైభవం తీసుకురావడంతో పాటు, పార్టీ అధినేత కేసీఆర్ ను మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలన్నదే తన రాజకీయ లక్ష్యం అని మోరల్ శ్రీనివాస్ తన అనుచరుల వద్ద పేర్కొనున్నట్లు తెలుస్తుంది. ఈ లక్ష్యంతో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, కార్యకర్తలను కలుపుకునే ముందుకు సాగుతున్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు.

- వ్యాపార రంగంలో తనకంటూ గుర్తింపు..

వ్యాపార రంగంలో తనకంటూ గుర్తింపు సంపాదించుకున్న మోరల్ శ్రీనివాస్ రాజకీయాల్లోనూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని ప్రయత్నిస్తున్నారనే చర్చ కొనసాగుతోంది. ముఖ్యంగా యువత, స్థానిక నాయకులు ఆయనతో కలిసి పని చేసేందుకు ఆసక్తి చూపుతున్నారని రాజకీయ వర్గాల్లో అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

- బాన్సువాడలో బీఆర్ఎస్ కు బలం...

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వం, కేటీఆర్ విజన్ పట్ల ఆకర్షితులై పార్టీలో క్రియాశీలకంగా మోరల్ శ్రీనివాస్ పనిచేస్తున్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని పార్టీ అగ్రనాయకత్వం కూడా గుర్తిస్తోంది. ఇటీవల కేటీఆర్ ను కలిసిన సందర్భంలో కూడా నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు.

మంత్రి శ్రీధర్ బాబుపై పార్టీ క్రమశిక్షణ సంఘంకు సస్పెన్షన్ నేతల ఫిర్యాదు

మంథని, బతుకమ్మ :షోకాజ్ నోటీసు ఇవ్వకుండానే తమ పై కక్ష కట్టిన మంత్రి శ్రీధర్ బాబు కావాలనే మాపై సస్పెన్షన్ వేటును వేయించారంటు ఆరోపిస్తూ మంథని కాంగ్రెస్ నాయకులు, ఉప సర్పంచ్ లకవత్ సావేందర్, లకవత్ లక్ష్మి, కోఆప్షన్ మెంబర్ ఖలీం లు టీపీసీసీ కి, పార్టీ క్రమశిక్షణ సంఘం కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. మంథనిలో ఎం. పి కార్యక్రమంలో పాల్గొన్నామన్న కారణంగా మమ్మల్ని సస్పెండ్ చేయించారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకే సస్పెన్షన్ విధించామని పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ చెప్పినట్లు భాదిత నేతలు తెలిపారు.తమ వివరణ తీసుకోకుండా, ఎలాంటి షోకాజ్ నోటీసు జారీ చేయకుండా సస్పెన్షన్ ఎలా విధిస్తారని వారు ఫిర్యాదులో ఆదినాయకులను ప్రశ్నించారు.మంథని కాంగ్రెస్‌లో సస్పెన్షన్ల విషయంలో రాష్ట్ర నాయకులు విచారణ జరిపి, చర్యలను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. నేతల సస్పెన్షన్, సస్పెన్షన్ నేత ఫిర్యాదు దరిమిల మంథని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో సస్పెన్షన్ల వ్యవహారం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. తమపై ఎలాంటి షోకాజ్ నోటీసు జారీ చేయకుండా, వివరణ తీసుకోకుండానే సస్పెన్షన్ విధించడంపై బాధిత కాంగ్రెస్ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు .ఈ సందర్భంగా బాధిత నేతలు కీలక ఆరోపణలు చేశారు.మల్లారం గ్రామంలో నిరుపేద పిల్లలకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసే సేవా కార్యక్రమంలో పాల్గొంటే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా? అని వారు ప్రశ్నించారు. స్థానిక రాజకీయాలు, తప్పుడు సమాచారంతోనే తమపై కక్షపూరితంగా చర్యలు తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్నామని తెలిపారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం కష్టపడే నాయకులపై ఇలాంటి ఏకపక్ష చర్యలు తీసుకోవడం పార్టీకి తీవ్ర నష్టం కలిగిస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిణామాల వల్ల ప్రత్యర్థి పార్టీలకు రాజకీయంగా లాభం చేకూరే ప్రమాదం ఉందని పేర్కొంటూ, పార్టీ అధిష్ఠానం వెంటనే జోక్యం చేసుకుని తమపై విధించిన సస్పెన్షన్లను రద్దు చేయాలని బాధిత కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేశారు.



కాంగ్రెస్ మండల నూతన కమిటీ ఎన్నిక

నిజామాబాద్,బతుకమ్మ :మండలంలోని కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా మండల కాంగ్రెస్ నాయకులు మండల నూతన కమిటీని ఎన్నిక చేసి నియామక పత్రాలు అందజేశారు. జిల్లా అధ్యక్షుడు నాగేష్ రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ వినయ్ రెడ్డి ఆదేశాలనుసారంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దయాకర్ ఆధ్వర్యంలో 16 మంది కాంగ్రెస్ కార్యకర్తలకు మండల ఉపాధ్యక్షులు,జనరల్ సెక్రెటరీ,సెక్రెటరీల గా నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దయాకర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.భవిష్యత్తులో చేపట్టబోయే పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ మండల జనరల్ సెక్రటరీగా నియమందించినందున మండల సీనియర్ నాయకులకు జిల్లా అధ్యక్షులు వినయ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశాడు.మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తూ మండలంలోని ఎప్పుడు అందుబాటులో ఉంటామని తెలిపారు అనంతరం గుం స్వామి మాట్లాడుతూ జనరల్ సెక్రెటరీగా ఎంపిక చేసినందున మండలంలోని సీనియర్ నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ చేసే కార్యక్రమాల్లో ఎప్పుడూ అందుబాటులో ఉంటూ మండలంలోని కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి తన వంతు సహకారం చేస్తానని వారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లే పోరం అధ్యక్షుడు వెంకటేష్, గంగాధర్ గౌడ్, భూర్ల అశోక్,నాగేష్, జి పురుషోత్తం, టిఎన్ రెడ్డి, ఎండి మోసిన్, రవి ప్రకాష్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బిచ్కుంద కుర్రాళ్ల సత్తా..!

జిల్లా స్థాయి ఖో-ఖోలో

ప్రథమ బహుమతి..!

బిచ్కుంద,బతుకమ్మ: 70వ SGF కామారెడ్డి జిల్లా స్థాయి ఖో-ఖో పోటీలలో బిచ్కుందలోని ఆర్కిడ్స్ హై స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నో పాఠశాలల జట్లు పోటీ పడగా, బిచ్కుంద కుర్రాళ్లు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నారు.ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన ముగ్గురు విద్యార్థులు వీ. రూపేష్, రోహన్ గౌడ్, వర్ధన్ లకు ప్రత్యేక అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. రాత్రి పగలు కష్టపడి సాధన చేసి, జిల్లా స్థాయిలో బిచ్కుంద పేరును మారుమోగించారు.అంతేకాదు, ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వీ. రూపేష్ రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపిక కావడం బిచ్కుంద వాసులకు మరింత గర్వకారణంగా మారింది. రాష్ట్ర స్థాయిలో కూడా ఇదే సత్తా చాటి, బిచ్కుంద ఖ్యాతిని మరింత పెంచాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ముగ్గురు విద్యార్థులను ఘనంగా అభినందించారు. చదువులోనే కాదు, ఆటల్లోనూ బిచ్కుంద పిల్లలు తగ్గేదే లేదని నిరూపించారని హర్షం వ్యక్తం చేశారు.రూపేష్ కు రాష్ట్ర స్థాయి పోటీలలో విజయం సాధించి, జాతీయ స్థాయికి ఎదగాలని బిచ్కుంద ప్రజలు ఆశీర్వదిస్తున్నారు.

కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం తెలంగాణ రైతాంగానికి వరప్రదాయిని...

మేడిగడ్డ నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు 400 కిలోమీటర్ల మహా సైకిల్ యాత్ర విజయవంతం.
రైతుల కష్టాలను కేసీఆర్ వివరించాం – మూడు గంటలపాటు ఆత్మీయంగా మాట్లాడిన కేసీఆర్
మేడిగడ్డలో రెండు పిల్లర్ల సమస్యను చూపించి కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు.
– ఉప్పు రాజ్ కుమార్



పెద్దపల్లి ప్రతినిధి, బతుకమ్మ: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, అపర భగీరథుడు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనాన్ని ప్రజలకు వివరిస్తూ, రైతులకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన 400 కిలోమీటర్ల మహా సైకిల్ యాత్ర విజయవంతంగా ముగిసిందని బీఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్ తెలిపారు.అక్టోబర్ 28న మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ వద్ద ప్రారంభమైన సైకిల్ యాత్ర నవంబర్ 4న కొండపోచమ్మ సాగర్ వద్ద ముగిసిన సందర్భంగా కేసీ ఆర్ చిత్రపటానికి పాలభిషేకం నిర్వహిం చిన అనంతరం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లా డారు. ఎనిమిది రోజులపాటు సాగిన ఈ యాత్రలో మేడిగడ్డ, కన్నెపల్లి లక్ష్మీ పంప్‌హౌస్, అన్నారం, సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లి, నంది మేడారం పంప్‌హౌస్, లక్ష్మీపూర్ పంప్‌హౌస్, మిడ్ మానేరు, అనంతగిరి, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ మీదుగా కొండపోచమ్మ సాగర్ వరకు ప్రయాణించి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాలను పరిశీలించి నట్లు వివరించారు. మేడిగడ్డలో రెండు పిల్లర్లకు ఏర్పడిన సమస్యను సాకుగా చూపించి కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తమే నిరుపయోగమైం దని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుదు ప్రచారం చేస్తోందని విమర్శించారు. కన్నెపల్లి వద్ద పుష్కలంగా నీరున్న సమయంలో పంపులను ఆన్ చేసి రైతులకు సాగునీరు అందించాలని కేటీఆర్ స్వయంగా సూచించిన ప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. యాత్రలో అనేక గ్రామాల రైతులు సాగునీరు అందకపోవడం, విద్యుత్ సమస్యలు, ఎరువుల కొరతతో పడుతున్న ఇబ్బందులను తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే తమ కష్టాలు తీరుతాయని పలువురు రైతులు అభిప్రాయపడినట్లు ఆయన పేర్కొన్నారు.యాత్ర ముగిసిన అనం తరం కేసీఆర్ ను కలిసి ఎనిమిది రోజుల అనుభవాలను, రైతుల ఆవేదనను వివరించినట్లు తెలిపారు. కేసీఆర్ దాదాపు మూడు గంటల పాటు తమతో ఆత్మీయంగా ముచ్చటించి, భోజనం పెట్టించి, టీ తాగించి, ప్రతి విషయాన్ని ఓపికగా విన్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో తాను పాల్గొన్న ఫోటోలను చూసి, తన ఫోన్ నంబర్ తీసుకోవాలని వ్యక్తిగత సిబ్బందికి సూచించడం జీవితంలో మరచిపోలేని అనుభూతి అని భావోద్వేగంతో తెలిపారు. కేసీఆర్ ఆత్మీయత, రైతాంగంపై ఆయనకున్న ప్రేమ తమకు మరింత స్ఫూర్తినిచ్చాయని, కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో పినియో గంలోకి తీసుకువచ్చే వరకు రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తామని రాజ్‌కుమార్ స్పష్టం చేశారు. సైకిల్ యాత్రలో కాశిపాక వాసు, ము త్యం లక్ష్మణ్ గౌడ్, ఆరేపల్లి సరేష్, అమ్ము కుమార్ లు తనతో పాటు పాల్గొన్నట్లు తెలిపారు.ఈ ప్రెస్ మీట్ లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మార్ము లక్ష్మణ్, కౌన్సిలర్ వెన్నం సుజాత – రవీందర్, మాజీ కౌన్సిలర్లు పెంచాల శ్రీధర్, పూదరి శేఖర్, ఉపసర్పంచ్ మేకల కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు పల్లె మధు, వైద శ్రీనివాస్, జక్కుల శ్రీకాంత్, అమెరిశెట్టి శ్రీకాంత్, సంతోష్, శ్రీనివాస్, కుక్క మనోజ్, రాజు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ



వేల్పూర్, బతుకమ్మ :మండలంలోని అక్కూర్ గ్రామంలో శుక్రవారం కళ్యాణ లక్ష్మి పథకం కింద మంజూరైనా లబ్ధిదారు పట్టేరి లక్ష్మికి చెక్కును పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారు పట్టేరి లక్ష్మి మాట్లాడుతూ, కళ్యాణ లక్ష్మి చెక్కు మంజూరుకు సహకరించిన బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మొత్యాల సునీల్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జిన్నా జనార్దన్, కాంగ్రెస్ నాయకులు పట్టేరి సాయన్న, శాల లింగం, జీపీఓ స్వాతి, పంచాయతీ కార్యదర్శి మహేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

డిస్ట్రిక్ట్ లెవల్ కబడ్డీకి జోనల్ లెవల్ సెలక్షన్

వేల్పూర్, బతుకమ్మ :అండర్ 14, అండర్ 17 కబడ్డీ విభాగంలో డిస్ట్రిక్ట్ లెవల్ జట్టు సెలక్షన్ కోసం జోనల్ లెవల్ అండర్ 14, అండర్ 17 కబడ్డీ పోటీలను స్థానిక జడ్పిహెచ్ ఎస్ స్కూల్ లో శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చి విజయం సాధించిన క్రీడకారులు డిస్ట్రిక్ట్ లెవల్ కబడ్డీ పోటీల్లో పాల్గొనను న్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఇంచార్జ్ హెడ్ మాస్టర్ ప్రభాకర్,వేల్పూర్ మండల టీఆర్టి ప్రెసిడెంట్ దేవానందం, వ్యా యామ ఉపాధ్యాయులు ఎం రాజేందర్, పిడి రాజేశ్వర్, పిడి గంగాధర్, పిడి సుకన్య తదితరులు పాల్గొన్నారు.



పేకాట స్థావరంపై బాన్సువాడ పోలీసుల మెరుపు దాడి

ఐదుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్
నగదు, వాహనాలు, సెల్‌ఫోన్లు స్వాధీనం

బాన్సువాడ, బతుకమ్మ : బాన్సువాడ మండలంలోని బోర్లం గ్రామంలో పేకాట స్థావరంపై బాన్సువాడ పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో డబ్బులు పెట్టి మూడు ముక్కలాట ఆడుతున్న ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.శుక్రవారం సాయంత్రం బోర్లం గ్రామంలోని పాత అంగన్వాడీ భవనం వరండాలో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు.ఈ దాడిలో ఐదుగురుని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.1,200 నగదుతో పాటు మూడు సెల్‌ఫోన్లు, మూడు మోటార్ సైకిళ్లు, ఒక సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని పట్టణ సీఐ తుల శ్రీధర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.